మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం
01 నవంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు.

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిఆర్ఎస్ హెచ్చరిక.

ఖమ్మం అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి:



ఖమ్మం జిల్లాలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బి.ఆర్.ఎస్. పార్టీ మీడియా సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, జిల్లా నాయకులు గుండాల ఆర్జేసి కృష్ణ, ఉప్పల వెంకటరమణ పాల్గొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, ప్రజలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.ప్రస్తుతం జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, విద్యావంతులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో అక్కడ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పినట్లే, తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు ప్రజలు ఈ ఎన్నికల ద్వారా తగిన షాక్ ట్రీట్మెంట్ ఇస్తారని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలో అద్భుతంగా సాగిన సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో కృత్రిమ కరువు సృష్టించబడిందని మండిపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మూడు ఉమ్మడి జిల్లాల్లో గ్రాడ్యుయేట్ ఎన్‌రోల్‌మెంట్ బ్రహ్మాండంగా సాగుతోందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో లక్షకు పైగా ఓట్లు నమోదయ్యాయని, పార్టీ క్యాడర్ గ్రామస్థాయిలో ప్రత్యేక కమిటీలు వేసుకుని శ్రమిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ పాలనలో సస్యశ్యామలంగా ఉన్న తెలంగాణను కరువు కోరల్లోకి నెట్టారని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్ట్, మేడిగడ్డను నిర్లక్ష్యం చేయడం వల్ల ఇవాళ రైతులు నీళ్ళు లేక అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ కూతురు కవితపై, బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, తెలంగాణలో డైవర్షన్ రాజకీయాలు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని ధ్వజమెత్తారు. మూడేళ్ల నుంచి కేవలం సమస్యలను సృష్టించి కాలం వెళ్లదీస్తున్నారని, హైదరాబాద్ భూముల అమ్మకాలు తప్ప ప్రజా సంక్షేమం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్.హెచ్.ఎం. ఉద్యోగులు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది సమ్మె చేస్తున్నా పట్టించుకోని నిర్లక్ష్య వైఖరి కాంగ్రెస్‌ది అని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని అందించిన ఘనతను ప్రస్తుత ప్రభుత్వం వృథాచేస్తోందన్నారు.ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన యువత, ఉద్యోగులు, ప్రజలు మోసపోయామని ఈరోజు మథనపడుతున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసిన వారే ఇప్పుడు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఆ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.జిల్లాలో ముగ్గురు మంత్రుల అరాచకాలకు ప్రజలు విసిగిపోయారని, రామారావు హత్య కేసులో నిజమైన దోషులను వదిలేసి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న పోలీసు యంత్రాంగాన్ని హెచ్చరించారు. తక్షణమే ఈ ఘటనపై సిట్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, విద్యావంతులైన ఓటర్లందరూ తమ ఓటు హక్కును సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ మోసాలను గ్రహించి అక్కడి గ్రాడ్యుయేట్లు ఎన్నికల్లో ఆ పార్టీని ఎలా ఓడించారో, తెలంగాణలోనూ అదే పునరావృతం కాబోతుందన్నారు.ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా కాంగ్రెస్ నిలబెట్టుకోలేదని, దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, నాయకులు కోటి సైదిరెడ్డి, బలుసు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ ఆశయాల సాధనకు కృషి చేస్తాం.

- దేశ సమగ్రత, సమైక్యత కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం.
- పీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి.
- మండల అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో
ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను.

చర్ల అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి:

చర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ ప్రధానిగా ఆమె తీసుకున్న కీలక నిర్ణయాలు భారతదేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. దేశ ఐక్యత, ప్రజల సంక్షేమం కోసం ఆమె చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు.



దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకురాలు ఇందిరా గాంధీ అని, ఆమె చూపిన మార్గంలో పయనిస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ నాయుడు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు, ఆమె చూపిన నాయకత్వ పటిమ ఎప్పటికీ మరువలేనివని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మడకం పద్మ, కాంగ్రెస్ నాయకులు గుండేపూడి భాస్కర్ రావు, పుగాకు సతీబాబు, నూపా కృష్ణ, సీనిగిరి సుధాకర్, ముప్పిడి రమేష్, మేడి రమేష్, కారం సుధాకర్, ఎనూటి గిరిబాబు, భాస్కర్, స్వరూప్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జేవిఆర్ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన. ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు.

సత్తుపల్లి అక్టోబర్ 31 మీ వార్త ఆర్ సి:


సత్తుపల్లి సింగరేణి సత్తుపల్లి ఏరియాలోని జే వి ఆర్ ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్,పదవీ విరమణ సందర్భంగా ఫిట్ సెక్రటరీ సీతారామరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఐఎన్‌టీయూసీ సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రహ్లాద్ కి హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రహ్లాద్ ఎంజీటీగా సింగరేణి సంస్థలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదిగి ఏజీఎం హోదాలో జేవిఆర్ఓసి,ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా సుమారు 38 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. సత్తుపల్లి ప్రాంత అభివృద్ధిలో, ముఖ్యంగా సింగరేణి పివిఎన్ఆర్, కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రహ్లాద్ పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. అలాగే జేవిఆర్ఓసి,లో లైట్ మోటార్ వెహికల్ రోడ్లు, హాల్ రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, సభా వేదిక వంటి అనేక అభివృద్ధి పనులు ఆయన ఆధ్వర్యంలో పూర్తికావడం ప్రశంసనీయమన్నారు. జే వి ఆర్ ప్రాజెక్టుకు ఫైవ్ స్టార్ రేటింగ్ రావడంతో పాటు, భద్రతా విభాగంలో మొదటి బహుమతి సాధించడం వంటి విజయాలు ఆయన పర్యవేక్షణలో సాధించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి ఆయన అందించిన సేవలు ఎప్పటికీ



గుర్తుండిపోతాయని అన్నారు.అలాగే ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, తన పిల్లలను కూడా ఉన్నత స్థానాల్లో నిలిపిన ప్రహ్లాద్ కుటుంబ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కోటేశ్వరరావు పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ప్రహ్లాద్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని ఈ సందర్భంగా కోటేశ్వరరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ జనరల్ సెక్రటరీ క్రాంతి, బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పొట్టి కిరణ్, బ్రాంచ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ అప్సర్ పాషా, అసిస్టెంట్ సెక్రటరీలు జగదీష్, ఐ.వి. రెడ్డి, సందీప్, రాంప్రసాద్, రత్నాకర్, రామచందర్, రాము, గాలి వెంకటేశ్వర్లు, జనగాం శ్రీనివాస్, చంద్రశేఖర్, వి. శ్రీనివాస్, చెరుకు రాజు, కొమురయ్య, కృష్ణ, ఆవుల, శీను, ఇక్బాల్, రాంబాబు, రవికాంత్, కాజా, షరీఫ్, చాంద్, యాకోబ్, రమేష్, శ్రీధర్, ముక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

సేవా ప్రస్థానానికి సగర్వ వీడ్కోలు.

- ఎన్. శేషు పద్మకు పదవీ విరమణ శుభాకాంక్షలు.
- వృత్తిపట్ల అంకితభావం, బాధ్యతల నిర్వహణలో నిబద్ధత సేవా మార్గంలో చెరగని ముద్ర.



ఖమ్మం అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి:



ఖమ్మం లో డిస్టిక్ పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ గా ఎన్. శేషు పద్మ పదవీ విరమణ చేశారు.ఖమ్మం లో స్వర్ణభారతి కల్యాణ మండపములో ఈ కార్యక్రమమును గొప్పగా ఏర్పాటు చేశారు. అనంతరం సహా ఉద్యోగులు మాట్లాడుతూ తన వృత్తి జీవితంలో అంకితభావం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పనితీరుతో సేవలందించారని, ఎస్. శేషు పద్మ పదవీ విరమణ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.విధి నిర్వహణలో చూపిన నిబద్ధత, సహచరులతో కలిసిమెలిసి పనిచేసే స్వభావం, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించే తీరు ఆమె సేవా ప్రస్థానానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయి.పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమే కాదు, ఎన్నో అనుభవాలను, మధుర జ్ఞాపకాలను వెంట తీసుకెళ్తూ జీవితంలో మరో కొత్త అధ్యాయానికి స్వాగతం పలికే సందర్భం కావాలని కోరుకున్నారు. ఇన్నాళ్లూ వృత్తిపరమైన బాధ్యతలతో గడిపిన ఆమె ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా, ప్రశాంతంగా సమయాన్ని గడుపుతూ ఆరోగ్యంతో, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఎస్. శేషు పద్మ భవిష్యత్తు జీవితం సుఖసంతోషాలతో, మనశ్శాంతితో, ఆరోగ్య ఆనందాలతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తోటి ఉద్యోగులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

సింగరేణి అధికారి ప్రహల్లాద్ సేవలు ప్రశంసనీయం.

- ఐఎన్టియుసి నేతలు క్రాంతి కుమార్, కోటేశ్వరరావు.

సత్తుపల్లి ఆగస్టు 31మీ వార్త టౌన్ రిపోర్టర్:

స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి జే.వి.యర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహల్లాద్ విధులు నిర్వహిస్తూ ఈరోజు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ సీతారామరాజు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఐఎన్టియూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ , ఏరియా ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు పాల్గొని పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందన జ్ఞాపికను అందజేశారు. ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ జే.వి.ఆర్ ఓసీ లో సుమారు మూడు సంవత్సరాలపాటు అధికారులు, ఉద్యోగులతో కలిసి సింగరేణి సంస్థలో అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి రవాణా జరుగుతున్న ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి దిశా నిర్దేశంలో జే.వి.యర్ ఓసి, సత్తుపల్లి ఏరియా అగ్రగామిగా ప్రథమ స్థానంలో నీలుపుటకు క్రియాశీలకంగా కృషి చేస్తూ సంస్థ అభ్యున్నతికి ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారని తెలియజేశారు. ఏరియా అధికారులు, ఉద్యోగుల మనసుల్లో తనదైన మార్క్ సాధించుకున్నారు అని తెలియజేశారు. వజ్ర సంకల్పం, క్రమశిక్షణ, పట్టుదల ద్వారా కష్టించి పని చేస్తే ఎలాంటి కఠినమైన లక్ష్యాలైన సాధించవచ్చు అని నిరూపించిన అధికారి ప్రహల్లాద్ అని తెలియజేశారు. అదేవిధంగా సింగరేణి సంస్థకు వివిధ ఏరియాలలో విధులు నిర్వహిస్తూ సుమారు 38 సంవత్సరాలు సేవలు అందిస్తూ సింగరేణి సంస్థ అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. వారి పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు నాగ ప్రకాష్, రత్నాకర్ బాబు, జగదీష్ మరాటి, మురళి, పొట్టి కిరణ్, ఐవి రెడ్డి, రాము, దావూద్, చంద్రశేఖర్, రాంబాబు, కాజా, ఆవుల శీను, రామచందర్, చెరకు రాజు, జనగామ శ్రీనివాస్, డి రమేష్, ఇక్బాల్, గాలి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, దామోదర్, సందీప్, కొమురయ్య, చాంద్ ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు పనులు పూర్తి చేయిస్తున్న ఆకునూరు సుప్రియ.

- షిఫ్ట్ ల వారిగా రోడ్లు మరమ్మత్తులు.

కొత్తగూడెం అక్టోబర్ 31 మీ వార్త ఆర్ సి:



సంకల్పం మంచిదైతే ఎంత పెద్ద సమస్యలనైనా త్వరితగతిన నివారించవచ్చునని చక్కటి ఆలోచనతో పనిచేస్తున్నారు కొత్తగూడెం మున్సిపాలిటీ 15 డివిజన్ కార్పొరేషన్ కార్పొరేటర్, ఆకునూరి సుప్రియ రామవరం మెయిల్ మార్కెట్లోకి వెళ్లే దారిలో కల్వర్టు పనులు ఉదయం వేళల మాత్రమే జరిగితే ఆలస్యమైతుందనే ఉద్దేశంతో కాంట్రాక్టర్ తో మాట్లాడిన ఆకునూరి సుప్రియ రాత్రి వేళలో కూడా వర్కర్స్ తో షిఫ్టులు వారీగా వారితో పనులు చేయించి ప్రజలకు ఇబ్బందులు కలగకూడదని ఈ కల్వర్టును రోడ్డు పనులను పూర్తి చేయిస్తున్నారు. కల్వర్టు పనులను కాంట్రాక్టుకి ఇచ్చి వేసాము వారు ఎప్పుడన్నా చేసుకోనీలే అని ఊరుకుండే ఈ రోజుల్లో ఆడపిల్ల అయినా నిద్రపోకుండా తనను నమ్మి ఓట్లు వేసిన ఓటర్ల కు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో రాత్రి పగలు షిఫ్టులవారీగా పనులు చేస్తూ ఉన్న ఆకునూరి సుప్రియ అభినందనీయులు వీరికి తోడుగా యువజన కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం తదితరులు కల్వర్టు పనులను పర్యవేక్షిస్తున్న వారు అభినందనీయులు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు
నమోదును వేగవంతం చేయాలి.

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: బీజేపీ మండల అధ్యక్షుడు నూప రమేష్.



చర్ల అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి:
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని చర్ల మండల బీజేపీ అధ్యక్షుడు నూప రమేష్ పిలుపునిచ్చారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి పట్టభద్రుడు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ అభివృద్ధి, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ కోసం తమ గొంతుకను వినిపించేందుకు ఎమ్మెల్సీ ఓటు ఒక ముఖ్యమైన అవకాశమని తెలిపారు. సమాజంలో విద్యావంతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కుల పరిరక్షణకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు వేదికగా నిలుస్తాయని అన్నారు. కాబట్టి చర్ల మండలంలోని అర్హులైన పట్టభద్రులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటరు నమోదు అనేది కేవలం ఒక ప్రక్రియ మాత్రమే కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి విద్యావంతుడి బాధ్యత అని నూప రమేష్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు వచ్చి ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

జేవి.యర్ ఓసి ప్రాజెక్ట్
ఆఫీసర్ ప్రహల్లాద్ కి ఘన వీడ్కోలు.

- సింగరేణి కాంట్రాక్ట్ డ్రైవర్స్ అసోసియేషన్.





సత్తుపల్లి అక్టోబర్ 31 టౌన్ రిపోర్టర్: స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణి జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా సత్తుపల్లి సింగరేణి కాంట్రాక్ట్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేశారని తెలియజేస్తూ పదవి విరమణ అనంతరం వారి కుటుంబ సభ్యులతో కలిసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ డైవర్స్ అసోసియేషన్ నాయకులు , కాంట్రాక్ట్ ఉద్యోగులు , ఇతరులు పాల్గొన్నారు.

గిరిజన చిన్నారులకు పోలీసుల ఆప్యాయత..
100 మందికి నూతన దుస్తుల పంపిణీ.

- కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంతో గిరిజన గ్రామాల్లో ప్రజలతో మమేకమైన పోలీసులు.



చర్ల అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి: గిరిజన గ్రామాల ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువ కావడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుని అండగా నిలిచేందుకు కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో చర్ల మండల పరిధిలోని చెన్నాపురం, ఎర్రంపాడు గిరిజన గ్రామాల్లో శనివారం ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రెండు గ్రామాలకు చెందిన 100 మంది చిన్నారులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. చిన్నారులకు దుస్తులు అందజేసి వారితో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన గ్రామాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా పోలీస్ శాఖ అండగా ఉంటుందని డీఎస్పీ భరోసా కల్పించారు.
ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై పలు సూచనలు చేశారు. చిన్నారులను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని, వారికి నాణ్యమైన విద్య అందించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సై నర్సిరెడ్డి, స్పెషల్ పార్టీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇస్రో ప్రయోగం సక్సెస్..

న్యూఢిల్లీ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఖాతాలో మరో అద్భుత విజయం చేరింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు

తెలంగాణ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం.

- ప్రాణాలను అర్పించిన వీరులకు మోడ్రన్ ఇఖ్రా స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయుల ఘన నివాళి.



కొత్తగూడెం అక్టోబర్ 31 మీ వార్త ఆర్ సి: ఈ సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం 12 వ వార్డు లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టూ టౌన్ సిఐ మాట్లాడుతూ.. మీ ప్రశాంతమైన జీవితం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడానికి. మన రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టిన పోలీసు అమరవీరులకు ఘన నివాళులు అర్పించడానికి. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం అని ఈ సందర్భంగా తెలంగాణ పోలీసుల సేవలను, వారి త్యాగాలను, వారి కుటుంబాల బాధలను, సమాజం పట్ల వారి బాధ్యతలను మననం చేసుకోవడం మనందరి కర్తవ్యం. ఖాకీ దుస్తుల వెనుక ఉన్న త్యాగం ఒక్కసారి ఆలోచించాలని కోరారు. ప్రజలంతా రాత్రిపూట ప్రశాంతంగా నిద్రపోతున్నప్పుడు మీ వీధుల్లో గస్తీ తిరుగేది పోలీసులు అన్నారు. మీరంతా కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగలు జరుపుకుంటున్నప్పుడు మీ భద్రత కోసం విధులు నిర్వహించే పోలీసులను అందరూ గుర్తించాలి అన్నారు. భారీ వర్షాలు, వరదలు, ప్రమాదాలు జరిగినప్పుడు మిమ్ముల్ని రక్షించడానికి ముందుకు వచ్చే వారే పోలీసులు. పోలీసు అంటే కేవలం ఖాకీ దుస్తులు ధరించిన వ్యక్తి కాదు. ఆ ఖాకీ దుస్తుల వెనుక ఒక మనసుంది. ఆ మనసులో ఒక కుటుంబముంది. ఆ కుటుంబంలో తన రాక కోసం ఎదురుచూసే తల్లిదండ్రులు, భార్యాబిడ్డలు ఉన్నారు. అయినా వ్యక్తిగత సుఖాలకంటే ప్రజల భద్రతకే ప్రాధాన్యం ఇస్తూ విధులు నిర్వహించే అవసరమైతే సమాజం కోసం తన ప్రాణాలను కూడా త్యాగం చేసేవాడు పోలీసు అమరవీరుడు. తెలంగాణ పోలీసుల సేవలు అలాగే మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో బాధితులకు సహాయం అందించడానికి ప్రత్యేక పోలీసు విభాగం షీ టీం కూడా, సహాయక వ్యవస్థలు ఉన్నాయి. ఒక మహిళ భయం లేకుండా బయటకు వెళ్లగలిగినప్పుడే సమాజంలో నిజమైన స్వేచ్ఛ ఉన్నట్లు భావించాలి. మహిళల గౌరవాన్ని కాపాడటం అంటే సమాజ గౌరవాన్ని కాపాడటమే. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసుల సేవలు రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల సంఖ్యతో రహదారి భద్రత ఒక పెద్ద సవాలుగా మారింది. ట్రాఫిక్ పోలీసులు మండుటెండల్లోనూ, వర్షాల్లోనూ రహదారులపై నిలబడి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ ఉపయోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా పోలీసుల కృషికి సహకరించాలి అన్నారు. స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ పండుగలు, ఉత్సవాల్లో పోలీసుల త్యాగం దసరా, దీపావళి, రంజాన్, బక్రీద్, క్రిస్మస్, బోనాలు, బతుకమ్మ వంటి పండుగలను ప్రజలు మనం మన కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకుంటారు. కానీ అదే సమయంలో పోలీసులు ప్రజల భద్రత కోసం బందోబస్తు విధుల్లో నిమగ్నమై ఉంటారు. ఒకవైపు ప్రజలు కుటుంబ సభ్యులతో పండుగలు జరుపుకుంటుంటే, మరోవైపు పోలీసులు తమ కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహించాల్సి వస్తుంది. ఇది వారి వృత్తిలోని బాధ్యతను, వ్యక్తిగత త్యాగాన్ని తెలియజేస్తుంది.
"మన ఆనందాల వెనుక కనిపించని కాపలా -- పోలీసుల విధి నిర్వహణ." అలాంటి పోలీసులను గౌరవించాలని

ప్రజలు చట్టాలను గౌరవించాలి. నేరాల గురించి తెలిసినప్పుడు పోలీసులకు సమాచారం అందించాలి. తప్పుడు వార్తలను ప్రచారం చేయకూడదు. ట్రాఫిక్ నియమాలను పాటించాలి. అదే విధంగా పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా, గౌరవప్రదంగా వ్యవహరించాలి. ప్రజల విశ్వాసమే పోలీసు వ్యవస్థకు నిజమైన బలం అని విద్యార్థులకు తెలియజేశారు. పోలీసుల సేవలకు మనస్ఫూర్తిగా వందనం
ఒక మంచి సమాజ నిర్మాణానికి విద్య ఎంత అవసరమో, వైద్యం ఎంత అవసరమో, న్యాయం ఎంత అవసరమో, శాంతిభద్రతలు కూడా అంతే అవసరం. ఆ శాంతిభద్రతలను పరిరక్షించే బాధ్యతను భుజాన వేసుకున్న పోలీసుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవి అని కూడా అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు తెలంగాణ పోలీసుల సేవలకు హృదయపూర్వక అభినందనలు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ఘన నివాళుల.

సింగరేణిలో మార్మోగిన జాతీయ ఐక్యతా నినాదం.

- సర్దార్ పటేల్ స్ఫూర్తితో దేశ సమగ్రతకు ప్రతిజ్ఞ.

- ప్రధాన అధికారి ఎస్. వెంకటాచారి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం.

సత్తుపల్లి అక్టోబర్ 31 మీ వార్త ఆర్సీ: దేశ ఐక్యతే మన బలం.సమగ్రతే మన సంకల్పం అనే నినాదంతో సింగరేణి సత్తుపల్లి ప్రాంతం జాతీయ ఐక్యతా స్ఫూర్తితో మార్మోగింది. భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని సింగరేణి సంస్థ సత్తుపల్లి ప్రాంత పరిధిలో శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రాంత ప్రధాన అధికారి ఎస్. వెంకటాచారి ఆధ్వర్యంలో గనులు, వివిధ విభాగాలు, కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు దేశ ఐక్యత, సమగ్రత, అంతర్గత భద్రత పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

అఖండ భారత నిర్మాణంలో పటేల్ పాత్ర చిరస్మరణీయం.



ఈ సందర్భంగా ప్రధాన అధికారి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్. వెంకటాచారి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానంతరం సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి అఖండ భారత నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహనీయుడు సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని కొనియాడారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమాధికార పరిరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. పటేల్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన సమక్షంలో ఉద్యోగులు జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ స్వీకరించారు.



గనుల నుంచి వైద్యశాల వరకు.. ఐక్యతా ప్రతిజ్ఞ.
సత్తుపల్లి ప్రాంత పరిధిలోని జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ (జేవీఆర్ కిష్టారం) ఓపెన్ కాస్ట్, జేవీఆర్ బొగ్గు రవాణా కేంద్రం (సీహెచ్‌పీ), జేవీఆర్ వైద్యశాలతో పాటు అన్ని విభాగాల్లో ఆయా విభాగాధిపతుల ఆధ్వర్యంలో ఐక్యతా ప్రతిజ్ఞా కార్యక్రమంలో,కార్మిక సంఘాలు. ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

జాతీయ ఐక్యతే దేశ ప్రగతికి పునాది.

- జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం.

- దేశ సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం: ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. గోపి.

సత్తుపల్లి అక్టోబర్ 31 మీ వార్త ఆర్సీ:
భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గొప్పతనమని, దేశ సమగ్రతను కాపాడుకోవడంలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. గోపి పిలుపునిచ్చారు.భారత ఉక్కు మనిషి, దేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని శనివారం సత్తుపల్లి జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను ఎన్‌సీసీ కేర్‌టేకర్ డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. గోపి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానంతరం దేశవ్యాప్తంగా ఉన్న అనేక సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి, అఖండ భారత నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. ఆయన దూరదృష్టి, పట్టుదల, దేశభక్తి నేటి యువతరానికి ఆదర్శప్రాయమన్నారు. కులమతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా భారతీయులందరూ ఒక్కటేనన్న భావనతో ముందుకు సాగినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు పటేల్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని జాతీయ సమైక్యతకు వారధులుగా నిలవాలని సూచించారు.





ఐక్యతా సందేశంతో ఎన్‌సీసీ క్యాడెట్ల ర్యాలీ.
అనంతరం జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రాముఖ్యతను చాటుతూ ఎన్‌సీసీ క్యాడెట్లు ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. జాతీయ సమైక్యత, సోదరభావం, దేశభక్తి, సామాజిక సామరస్యం వంటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ ర్యాలీ కొనసాగింది. దేశ ఐక్యతను కాపాడుకోవడం, ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ కేర్‌టేకర్ డాక్టర్ విజయలక్ష్మి కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రామవరంయూపీహెచ్‌సీకి వీల్‌చైర్ వితరణ.

- రోగుల ఇబ్బందులను గుర్తించి ముందుకొచ్చిన దాతలు.

- యూపీహెచ్సీ హాస్పిటల్ అభివృద్ధి పథంలో కి తీసుకు వెళుతున్న నర్సింగ్ ఆఫీసర్ శంకరమ్మ.

అక్టోబర్ 31 భద్రాద్రి కొత్తగూడెం, మీ వార్త ఆర్ సి:
రామవరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పొరేషన్ పరిధిలోని రామవరం అర్బన్ హెల్త్ సెంటర్ ను నర్సింగ్ ఆఫీసర్ శంకరమ్మ నేతృత్వంలో ఈ హెల్త్ సెంటర్ ను దినదినం అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నారు. హాస్పిటల్ కి అవసరం ఉన్న మౌలిక వసతులను ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురాకుండా స్వచ్ఛంద సంస్థలు మరియు దాతల నుండి వితరణలు స్వీకరిస్తూ ఈ హెల్త్ సెంటర్ కు వచ్చే రోగులకు అవసరమైన పరికరాలను సమకూర్చుకోవడం అభినందనీయం, అందులో భాగంగా రోజువచ్చే రోగులలో కొంతమంది నడవలేని రోగుల ఇబ్బందులను గుర్తించి దాతలు వీల్‌చైర్‌ను వితరణగా అందజేశారు.



ఆసుపత్రికి వైద్య సేవల కోసం వచ్చే వృద్ధులు, నడవలేని రోగులకు వీల్‌చైర్ అవసరమని నర్సింగ్ ఆఫీసర్ శంకరమ్మ అభ్యర్థించడంతో, అమీర్మోహ్ష బేగం జ్ఞాపకార్థం ఎండీ అస్లాం, ఎండీ వహీదా భాను ముందుకొచ్చి వీల్‌చైర్‌ను అందజేశారు. రోగులకు అవసరమైన సమయంలో వీల్‌చైర్ అందుబాటులో ఉండటం వల్ల ఆసుపత్రిలో వారికి ఎంతో సౌకర్యం కలుగుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. రోగుల అవసరాన్ని గుర్తించి మానవతా దృక్పథంతో వీల్‌చైర్ అందించిన దాతలకు ఆసుపత్రి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

సబ్ కలెక్టర్ సాక్షిగా.?
పశువైద్య శాఖ నిర్లక్ష్యం బట్టబయలు.

- ఆసుపత్రుల్లో సిబ్బంది జాడేది? సమయపాలన ఏదీ.?

- వైద్యం కోసం వస్తే వైద్యులే కనిపించరు.. రైతుల గోడు పట్టించుకునేదెవరు.?

- కల్లూరు, చెన్నూరు పశువైద్య కేంద్రాల్లో విధుల పట్ల అలసత్వం.మూగజీవాలకు అందని వైద్యం.

సత్తుపల్లి అక్టోబర్ 31 మీ వార్త ఆర్.సి: పశువులకు వైద్యం అందించాల్సిన ప్రభుత్వ పశువైద్య కేంద్రాల్లోనే నిర్లక్ష్యం రాజ్యమేలుతోందా? రైతుల జీవనాధారమైన పశుసంపదకు సకాలంలో చికిత్స అందించాల్సిన బాధ్యతను కొందరు సిబ్బంది విస్మరిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయి. ఆసుపత్రులు ఉన్నా వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం.. విధులకు రావాల్సిన సమయాన్ని పట్టించుకోకపోవడం.. వైద్యం కోసం వచ్చే రైతులను గంటల తరబడి నిరీక్షణకు గురిచేయడం వంటి పరిణామాలు పశువైద్య శాఖ పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. సబ్ కలెక్టర్ పర్యటన సమయంలోనూ ఈ పరిస్థితులు వెలుగులోకి రావడం శాఖలో పర్యవేక్షణ లోపాలను ఎత్తిచూపుతోంది. విధుల వేళల్లో సిబ్బంది ఎక్కడ? కల్లూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ఉదయం 10 గంటలు దాటినా వెటర్నరీ అసిస్టెంట్ విధులకు హాజరుకాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదే తరహా పరిస్థితి చెన్నూరు పశువైద్య కేంద్రంలోనూ కనిపిస్తోందని, ఉదయం 11 గంటలు దాటినా సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని పశుపోషకులు వాపోతున్నారు. విధులకు హాజరుకావాల్సిన సమయానికే సిబ్బంది కనిపించకపోతే పశువులకు వైద్యం అందించేది ఎవరు? రైతుల సమస్యలు వినేది ఎవరు? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



వైద్యం కోసం వస్తే. ఎదురుచూపులేనా?

రైతులు అప్పులు చేసి, ఎంతో శ్రమించి ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలను పెంచుకుంటున్నారు. పశువులకు అనారోగ్యం వస్తే ప్రభుత్వ పశువైద్య కేంద్రాలనే ఆశ్రయిస్తున్నారు. అయితే అక్కడ వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని బాధితులు చెబుతున్నారు. అత్యవసర సమయంలో సకాలంలో చికిత్స అందకపోతే పశువుల ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువులే జీవనాధారంగా ఉన్న రైతులకు ఈ పరిస్థితి ఆర్థికంగా కూడా భారంగా మారుతోంది.

సబ్ కలెక్టర్ పర్యటనలోనూ బయటపడిన పరిస్థితులు..

కల్లూరు డివిజన్ పరిధిలోని పశువైద్య కేంద్రాల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. సబ్ కలెక్టర్ పర్యటన సందర్భంగా కూడా సిబ్బంది గైర్హాజరు, సమయపాలన లోపం వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారుల పర్యటన సమయంలోనే పరిస్థితులు ఇలా ఉంటే సాధారణ రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తనిఖీలు నిర్వహించడం వరకే అధికారుల బాధ్యత ముగుస్తుందా? క్షేత్రస్థాయిలో మార్పు తీసుకొచ్చే చర్యలు ఎక్కడ? అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

మూగజీవాలకు వైద్యం అందకపోతే బాధ్యత ఎవరిది? సకాలంలో వైద్యం అందక పశువులు మృత్యువాత పడిన ఘటనలు కూడా ఉన్నాయని కొందరు పశుపోషకులు



ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరం ఉంది. పశువైద్య కేంద్రాల్లో హాజరు రిజిస్టర్లు, విధుల సమయాలు, వైద్య సేవల వివరాలను పరిశీలిస్తే నిర్లక్ష్యానికి సంబంధించిన వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. విధులకు గైర్హాజరయ్యే సిబ్బందిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.


జీతాలు ప్రభుత్వానివి.. బాధ్యత ప్రజల పట్ల ఉండాలి. ప్రభుత్వ పశువైద్య కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది విధి నిర్వహణపై జిల్లా పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, సిబ్బంది హాజరు తీరును పరిశీలించాలి. ప్రతి కేంద్రంలో నిర్దిష్ట సమయాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. అత్యవసర వైద్య సేవలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలి. మూగజీవాలకు మాటలు రావు.. వాటి బాధను చెప్పుకునే అవకాశం లేదు. వాటి ప్రాణాలనే నమ్ముకుని జీవిస్తున్న రైతుల ఆవేదనను మాత్రం అధికారులు నిర్లక్ష్యం చేయకూడదు! ఆసుపత్రి భవనాలు ఉండటం కాదు.. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించడమే ముఖ్యం. కల్లూరు, చెన్నూరు పశువైద్య కేంద్రాల్లో నెలకొన్న పరిస్థితుల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలి. బాధ్యులపై చర్యలు తీసుకుని రైతులకు సకాలంలో పశువైద్య సేవలు అందించాలని పశు పోషకులు డిమాండ్ చేస్తున్నారు.

కామ్రేడ్ సిపిఎం సీనియర్ నాయకులు సామినేని రామారావు హత్య కేసును పక్కదారి పట్టించే ప్రయత్నాలను అడ్డుకోవాలి.


- సిపిఎం ఆధ్వర్యంలో ప్రథమ వర్ధంతి సభ, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన.

సత్తుపల్లి అక్టోబర్ 31 మీ వార్త ఆర్ సి:

సత్తుపల్లి సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ స్వామినేని రామారావు ప్రథమ వర్ధంతి సభను సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు రైతు సంఘం నాయకులు రావుల రాజబాబు, మొరంపూడి వెంకటేశ్వరావు,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. పార్టీకి, ప్రజా ఉద్యమాలకు ఆయన చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు.
అనంతరం స్వామినేని రామారావు హత్య కేసు విచారణను పక్కదారి పట్టించే విధానాలను వ్యతిరేకిస్తూ సత్తుపల్లి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. హత్య కేసులో వాస్తవాలు వెలుగులోకి రావాలని, నిష్పక్షపాతంగా విచారణ జరిపి హత్యకు బాధ్యులైన వారిని గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి



కొలిక పోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన నాయకులు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు మాట్లాడుతూ, కామ్రేడ్ సామినేని రామారావుకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని, హత్య కేసులో ఎలాంటి జాప్యం లేకుండా సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అధికారపక్ష ఒత్తిళ్లకు పూర్తిగా తొలగి ఆత్మగౌరవం కూడా వదిలిపెట్టి కేసును బ్రష్టు బ్రష్ చేస్తున్న తీరులో వ్యవహరిస్తున్న సిపి ఖమ్మం జిల్లాలో ఉండటమే ఈ జిల్లా కు అవమానకరమన్నారు సీపీని సస్పెండ్ చేసి అసలైన నేరస్తులు ఎవరో తెలియజేయాలని డిమాండ్ చేశారు అంతే కాకుండా అధికార అధికారపక్ష ఒత్తిళ్లకు తలలో గీ అంతకులను



కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు వెంటనే ఈ ఘటనపై సిట్ విచారణ జరిపించి అసలైన దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలిక పోగు సర్వేశ్వరరావు రైతు సంఘం నాయకులు, రావులరాజబాబు మోరంపూడి వెంకట్రావు, చావా రమేష్, ఎస్ కే వలి, ఎస్ కే భాష, వెంకటేశ్వరరావు, రాము, జిలాని, భాస్కర్, రఫీ, బాబు ,సైదా మరియు తదితరులు పాల్గొన్నారు.

నీటిపారుదల శాఖ కార్యాలయం ఎదుట నీటి నిల్వ.

- భారీ వర్షానికి జలమయమైన కార్యాలయ ప్రాంగణం.. అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం.

నేలకొండపల్లి అక్టోబర్ 31 మీ వార్త ఆర్ సి:

నేలకొండపల్లి ప్రజలకు, ముఖ్యంగా రైతులకు సాగునీటికి సంబంధించిన సేవలు అందించాల్సిన నీటిపారుదల శాఖ కార్యాలయం ఎదుటే వర్షపు నీరు నిలిచిపోవడం అధికారుల పనితీరుపై విమర్శలకు తావిస్తోంది. మండల కేంద్రంలోని నీటిపారుదల శాఖ కార్యాలయం ప్రాంగణం గత రాత్రి కురిసిన భారీ వర్షానికి పూర్తిగా జలమయమైంది. కార్యాలయం ఎదుట పెద్దఎత్తున నీరు నిలిచిపోవడంతో అక్కడికి వచ్చే రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో కార్యాలయం ముందు నీరు నిల్వ ఉంటోందని స్థానికులు చెబుతున్నారు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే రైతులు, ప్రజలు నీటిని దాటుకుంటూ లోపలికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు కార్యాలయానికి రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయ ప్రాంగణంలో నీరు నిలిచిపోవడంతో పరిసర ప్రాంతమంతా బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి.



రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన నీటిపారుదల శాఖ కార్యాలయం ఎదుటే వర్షపు నీరు నిలిచిపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కార్యాలయ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ప్రజలు గుర్తుచేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, నీటిపారుదల శాఖ కార్యాలయం వద్దే ఇలాంటి దుస్థితి నెలకొనడం చర్చనీయాంశంగా మారింది. కార్యాలయ ప్రాంగణంలో నీరు ఎక్కువసేపు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందడంతో పాటు పారిశుధ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయం ఎదుట నిలిచిన వర్షపు నీటిని తొలగించడంతో పాటు, నీరు బయటకు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా భవిష్యత్తులో వర్షాకాలంలో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం.





నేలకొండపల్లి అక్టోబర్ 31 మీ వార్త ఆర్ సి: నేలకొండపల్లి మండల కేంద్రంలో ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సి ఓటు నమోదు కార్యక్రమం మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ అర్హత కల్గిన ప్రతి ఒక్క పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో మొన్న జరిగిన ఎమ్మెల్సి ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క సిటు కూడా రాలేదని త్వరలో జరగబోయే ఎమ్మెల్సి తెలంగాణా లో రెండు సీట్లు అండ బలపరిచిన అభ్యర్థులు గెలిసే అవకాశం ఉందని అన్నారు, అమలు కానీ హామీల తో ఈ రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని అన్నారు, ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు సయ్యద్ మోహినూద్దీన్, కందరబోయిన గోపి, ఉప్పు శ్రీను లిక్కి నరేష్, చిట్యాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ బోయిన వేణు.



నేలకొండపల్లి అక్టోబర్ 31 మీ వార్త ఆర్ సి: నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో మాజీ మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ 42వ వర్ధంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ బోయిన వేణు వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు చేసిన సేవలు గురించి కొనియాడారు.. భారతదేశ ఉక్కు మహిళగా పేరుగాంచానన్నారు.. ఈ కార్యక్రమంలో బోయిన గురవయ్య, కోసూరి పానకాలు, కోసూరి రాజబాబు, బోయిన బ్రహ్మయ్య, పెద్ద నాయకుడు ఇరుగుదల నాగరాజు, బోయిన బ్రహ్మం, బోయిన గణేష్, కోసూరు రాజబాబు, పెద్ద కోసూరి వెంకటేశ్వర్లు, బోయిన లక్ష్మీపతి, లింగం రామకృష్ణ, గోగుల శేషయ్య, ఎస్ కే జాన్మియా, ములకలపల్లి వెంకటేశ్వర్లు, బోయిన రాములు, ఎడపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం జీవితాన్ని అంకితం చేసిన సామినేని.

- కారేపల్లి లో సామినేని వర్ధంతి.



కారేపల్లి అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి: పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి సీపీఎం సీనియర్ నాయకులు, రైతు సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి సామినేని రామారావు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు అన్నారు. కాంగ్రెస్ అరాచక శక్తులు చేతుల్లో హత్య గావించబడిన సామినేని రామారావు మొదటి వర్ధంతిని శనివారం కారేపల్లి లో నిర్వహించారు. సామినేని రామారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు, నరేంద్ర లు మాట్లాడుతూ సామినేని రామారావు రైతు సమస్యలపై రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు నడపడమే కాక రైతు సమస్యల పరిష్కారానికి నిత్యం తపించారన్నారు. ప్రజాసమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ కడవరకు నికారుసైన కమ్యూనిస్టుగా జీవించిన మచ్చలేని మార్క్సిస్టు నాయకుడని కొనియాడారు. తన సొంత భూమిని గ్రామ ప్రజల ఇండ్ల స్థలాలకై ఇచ్చిన ఉదారవంతుడని, ఎవరు కష్టాల్లో ఉన్న ఆదుకున్న మానవతావాదిగా మన్ననలు పొందారని తెలిపారు. కాంగ్రెస్ అరాచక శక్తుల చేతిలో హత్యకు గురైన సామినేని రామారావు కేసును ఉప ముఖ్యమంత్రి భట్టి నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఖమ్మం సీపీ ని ఉపయోగించుకొని అసలు నిందితులను కాపాడే కుట్ర జరగడం దుర్మార్గమన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి తన పక్షపాత బుద్ధిని వీడి అసలైన నిందితులను అరెస్టు చేయాలని లేనియెడల న్యాయం జరిగే వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ వర్ధంతిలో సీపీఎం సీనియర్ నాయకులు తలారి దేవప్రకాష్, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి, నాయకులు ముక్కా సీతారాములు, ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు, మేకల రమేష్, మంద శంకర్ తదితరులు పాల్గొన్నారు.ం

డీజీపీ కార్యాలయంలో ఘనంగా వల్లభభాయ్ పటేల్ జయంతి

హైదరాబాద్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) కార్యక్రమాన్ని శనివారం డీజీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ (పిడ ఎల్) గజరావు భూపాల్ పోలీసు అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. మల్టీ జోన్-ఎ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి దేశ సమైక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.

డీజీఎంను సన్మానించిన

పి ఎస్ ఆర్ యూత్ నేత ధోని



కారేపల్లి అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి: సింగరేణి ఏరియా వర్క్‌షాప్ డిజిఎం నాగరాజు నాయక్ తన ఉద్యోగ బాధ్యతల నుండి పదవీ విరమణ పొందిన సందర్భంగా శనివారంపి.ఎస్. ఆర్ మండల యూత్ ప్రెసిడెంట్ జర్పుల ధోని నాయక్‌లిఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ధోని నాయక్ మాట్లాడుతూ.. నాగరాజు నాయక్ తన సుదీర్ఘ సేవా కాలంలో సింగరేణి సంస్థ అభివృద్ధికి వర్క్‌షాప్ నిర్వహణలో ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు ఆయన సేవలు ఉద్యోగులకు యువతకు ఆదర్శప్రాయమని తెలిపారు నాగరాజు నాయక్ పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా వర్క్ షాప్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా నడుచుకోవాలి

ఎక్సైజ్ సీఐ లింగ గౌడ్.





కారేపల్లి అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉన్నత లక్ష్యాలతో జీవితంలో అని తల్లిదండ్రుల ఆశయాల కనుగొనంగా నడుచుకోవాలని ఎక్సైజ్ సిఐ లింగ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం గంజాయి ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ విజయ కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి ఎక్సైజ్ సీఐ పి. లింగ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు, మాదక ద్రవ్యాల వినియోగానికి లోనుకాకుండా క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని, దానిని సాధించేందుకు కష్టపడి చదువుకోవాలని తెలిపారు. తల్లిదండ్రుల కోసమో, ఉపాధ్యాయుల కోసమో కాకుండా, తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం కోసం విద్యార్థులు ఇష్టంతో, బాధ్యతతో విద్యనభ్యసించాలని హితవు పలికారు. మంచి విద్య, క్రమశిక్షణ, సత్ప్రవర్తనతోనే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని పేర్కొన్నారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయకుమారీ, అధ్యాపక సిబ్బంది, ప్రజల యువజన సంఘం అధ్యక్షులు పాపయ్య మెడికల్ ఆఫీసర్ డా. సురేష్ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్వలానగరం గ్రామంలో CONARE సంస్థ ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం.



కరకగూడెం అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం, కల్వలానగరం గ్రామంలో జూచీూ=ఱు సంస్థ ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పరిసరాలను శుభ్రపరిచి, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మరియు రహదారుల పక్కన మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జూచీూ=ఱు సంస్థ సిబ్బంది గ్రామస్తులకు వివరించారు. పచ్చదనం పెంపొందించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని కాపాడుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కల్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జూచీూ=ఱు సంస్థ ద్వారా తమ గ్రామ పంచాయతీలో ప్రజలకు ఉపయోగపడే అనేక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి సంస్థ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు గ్రామస్తుల సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కల్తి విజయ్ కుమార్, ఉప సర్పంచ్ స్వర్ణ లత, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, అంగన్‌వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది, జూచీూ=ఱు సంస్థ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. మన గ్రామం మన బాధ్యత, పరిశుభ్రత మనందరి బాధ్యత" అనే సందేశంతో ఈ శ్రమదానం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలి.

- ఎస్సీ లను కులం పేరుతో దూషిస్తే చర్యలు తప్పవు.

- ఎస్సీలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి.

- తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సోంలాల్, సంక్షేమ అధికారి చింతకాయల కృష్ణ.





కామేపల్లి అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి: పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి అవసరమైన సమయంలో వాటిని వినియోగించుకోవాలని తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు, ఎంపీడీవో ధరావత్ సోంలా ల్, ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతి గృహం సంక్షేమ అధికారి చింతకాయల కృష్ణ, ఏఎస్ఐ వెంకటరత్నం కోరారు.జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కామేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్ అధ్యక్షతన శనివారం పౌర హక్కుల పై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని ప్రసంగించారు.ప్రభుత్వం షెడ్యూల్డ్ కులముల వారికి అందిస్తున్న పథకాలు, సదుపాయాలు పై అవగాహన కల్పించారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారిని కులం పేరుతో దుర్భాషలాడిన, అవమానపరిచిన వెంటనే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వా లు అందిస్తున్న కులాంతర వివాహ ప్రోత్సాహం, పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కార్పొరేట్ కాలేజీ లలో ఉచిత అడ్మిషన్,ఫ్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు,పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు, బెస్ట్ అవైలబుల్ పాఠశాల సీట్లు, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధితో ఇతర దేశాల్లో డిగ్రీ అనంతరం చదువు కొరకు ప్రభుత్వం ఇస్తున్న 20 లక్షల సహాయం గురించి వివరించి షెడ్యూల్డ్ కులముల వారితోపాటు, గ్రామస్తులకు వారు అవగాహన కల్పించడం జరిగింది. విజయవంతంగా నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, ఆర్ఐ క్రాంతి కుమార్, పంచాయతీ కార్యదర్శి రామ్ లాల్, జిపిఓ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు ఏనూటి శ్రీను, వసంత, చిప్పలపల్లి రఘుపతి, అవినాష్, శీలపాక మహేష్, బుట్టి నాగరాజు, కొండం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో ఘనంగా 'వేవ్ సెలూన్' నూతన ప్రారంభం.

- ఆధునిక హెయిర్ స్టైలింగ్, గ్రూమింగ్ సేవలకు వేదికగా వేవ్ సెలూన్.

ఖమ్మం, అక్టోబర్ 31,మీ వార్త ప్రతినిధి.





ఖమ్మం నగరంలోని చెరువు బజార్‌లో యూనియన్ బ్యాంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన 'వేవ్ సెలూన్' ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. సెలూన్ యజమాని ఎస్.కె. నేహాల్ ఆధ్వర్యంలో, ఎస్.కె. ఖలీల్, ఎస్.కె. నాస్ సహకారంతో ఈ నూతన సెలూన్‌ను ప్రారంభించారు. స్థానిక ప్రాంతంలో ఆధునిక సెలూన్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ సంస్థను ఏర్పాటు చేశారు.ప్రస్తుత కాలంలో యువతతో పాటు అన్ని వయసుల వారు తమ వ్యక్తిగత అలంకరణ, హెయిర్ స్టైలింగ్, అందానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. మారుతున్న ఫ్యాషన్ ట్రెండ్స్‌కు అనుగుణంగా నూతన హెయిర్ స్టైల్స్, వ్యక్తిగత గ్రూమింగ్ సేవలకు డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం నగరంలోని చెరువు బజార్ ప్రాంతంలో వేవ్ సెలూన్ ప్రారంభం కావడం స్థానికులకు మరింత సౌకర్యవంతంగా ఉండనుంది.స్వయం ఉపాధి రంగంలో అడుగులు వేస్తూ, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ఎస్.కె. నేహాల్ ఈ సెలూన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.వ్యాపార రంగంలో యువత ముందుకు రావడం ఆర్థిక స్వావలంబనకు దోహదపడటమే కాకుండా, స్థానికంగా ఉపాధి అవకాశాల అభివృద్ధికి కూడా తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు.నూతనంగా ప్రారంభమైన వేవ్ సెలూన్ ప్రజల ఆదరణ పొందుతూ, ఖమ్మం నగరంలో మంచి గుర్తింపు సంపాదించాలని ఆకాంక్షించారు. నాణ్యమైన సేవలు, వినియోగదారుల సంతృప్తి, ఆధునిక శైలులతో సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ప్రారంభోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

సీపీఎం నీచ రాజకీయాలకు పరాకాష్ట.

- భట్టి విక్రమార్క పై అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్.

ఖమ్మం, అక్టోబర్ 31,మీ వార్త ప్రతినిధి.



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ప్రజల నాయకుడు భట్టి విక్రమార్క మల్లు పై సీపీఎం నాయకులు చేస్తున్న నిరాధార, అసత్య ఆరోపణలను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు.ఖమ్మంలో ఆయన మాట్లాడుతూ సీపీఎం జిల్లా నాయకత్వం ఉనికి కోల్పోయి, ప్రజల్లో పూర్తిగా పలుచన అయిందని, అందుకే ఇలాంటి చౌకబారు రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. కొన్ని మండలాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిష్టి బొమ్మ దగ్ధం చేయడం వారి దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని, ఇది ప్రజాస్వామ్యంలో క్షమించరాని నేరమని అన్నారు.ఖమ్మం జిల్లాకు, రాష్ట్రానికి భట్టి విక్రమార్క చేసిన సేవలను ప్రజలు గుర్తిస్తున్నారని, ఆయన నిజాయితీ, నిబద్ధత ఉన్న నాయకుడని, ఇలాంటి మహోన్నత వ్యక్తిపై బురదజల్లే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు సహించరని హెచ్చరించారు.సామినేని రామారావు హత్య ఘటన చాలా బాధాకరమని, ఈ ఘటనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని గౌడ్ తెలిపారు. గతంలోనే కాంగ్రెస్ పార్టీ తరపున పోలీసు యంత్రాంగాన్ని కలిసి, అసలైన నిందితులను వెంటనే పట్టుకొని, లోతైన విచారణ జరిపి, దోషులకు కఠిన శిక్ష పడేలా చూడాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని, రామారావు ఆత్మకు శాంతి చేకూరేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు గుర్తుచేశారు.శాంతి భద్రతల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. సీపీఎం నాయకులు ఇకనైనా తమ అసత్య ప్రచారాలు, డ్రామాలు ఆపి, పోలీసుల విచారణకు సహకరించి, సామినేని రామారావు కుటుంబానికి న్యాయం జరగడంలో సహాయపడాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని హితవు పలికారు.

సుదనపు భద్రయ్య మృతి తీరని లోటు

- నివాళులర్పించిన గుజ్జర్లపూడి రాంబాబు, పతే మహమ్మద్, ఆరేం రవి

- భద్రయ్య కుటుంబానికి అండగా ఉంటాం



కామేపల్లి, అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి :

కామేపల్లి మండలం రామకృష్ణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధనపు కోటయ్య తండ్రి సుధనపు భద్రయ్య దశదిన కర్మ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరేం రవి శనివారం పాల్గొని భద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భద్రయ్య మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం ,కాంగ్రెస్ నాయకులు భూక్య సీతారాములు,అజ్మీర రాందాస్, అజ్మీర అర్జున్, ఏనూటి శ్రీను,తంగిళ్ళపల్లి తిరుపతయ్య, భూక్య సుమన్, భద్రయ్య, పాషా,యాకూబ్,తులిస్య, చిగురు ప్రభాకర్, అజ్మీర పాపియా, అజ్మీర బాబు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు భాగం రంగారావు, జరపల రామారావు,అంతోటి అచ్చయ్య, అజ్మీర చిన్న నాయక్, అజ్మీర బన్సీలాల్, తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి లో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



కామేపల్లి, అక్టోబర్ 31మీ వార్త ప్రతినిధి :

ఉక్కు మహిళ,భారతదేశ మొదటి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన కామేపల్లి లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ పతే మహమ్మద్,ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం,మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్ ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు. దేశానికి, పార్టీకి, ప్రజలకు ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయ క్, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సీతారాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దీవెల రంగయ్య,వార్డు మెంబర్ లు ఏనూటి శ్రీను, వసంత, ఆత్మ కమిటీ డైరెక్టర్ అజ్మీర చిన్ని, కాంగ్రెస్ నాయకులు భూక్య సుమన్, తంగిళ్ళపల్లి తిరుపతయ్య, గుడివాడ శ్రీనివాసరావు, బండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఉక్కు మహిళ భారతదేశ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 42 వ వర్ధంతి వేడుకలు.

- ఉక్కు మనిషి భారతదేశ తొలి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలు.

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

ఖమ్మం, అక్టోబర్ 31,మీ వార్త ప్రతినిధి.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఉక్కు మహిళ భారతదేశ మొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఇందిర గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చిత్ర పటాలకు శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ భారతదేశ ఆత్మగౌరవాన్ని కాపాడటం కోసం దేశ సమగ్రత కోసం



తన ప్రాణాలను సైతం అర్పించారని, వారి త్యాగం భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిందని,దేశాన్ని ఐక్యంగా ఆమె చూపిన అచంచలమైన ధైర్యం,పేదరిక నిర్మూలనకు ఆమె తీసుకొన్న విప్లవాత్మక నిర్ణయాలు నేటికి ఆదర్శప్రాయమని శ్లాఘించారు అదేవిధంగా ఆమె చూపిన ధృడ నిచ్చయం ఎప్పటికీ కాంగ్రెస్ శ్రేణులకు దేశ ప్రజలకు మార్గదర్శకంగా ఉంటుందని అన్నారు.మనం అందరం ఆమె చూపిన బాటలో నడుస్తూ ఆమె ఆశయాలను కొనసాగించటమే మనం స్వర్గీయ ఇందిరా గాంధీ ఇచ్చే నిజమైన నివాళులు అని అన్నారు. అదే విధంగా భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దివస్ గా నిర్వహిస్తామని, భారతదేశంలోని 560 పైగా సంస్థానాలను భారత్ యూనియన్ లో విలీనం చేయడంలో ఆయన చారిత్రాత్మక పాత్ర పోషించారని అందుకే ఆయనను ఉక్కు మనిషి అంటారని మనందరంఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, కొట్టే రాజశేఖర్ ఖాజా మురళి, గజ్జి సూర్యనారాయణ, ఐ యన్ టి యు సి నాయకులు ఫజల్,రమణ, నగర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధోన్ వాన్ వెంకట్రావు, తలారి నాగభూషణం, తీగల రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి.

- సర్ 2026 , పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.

ఖమ్మం, అక్టోబర్ 31,మీ వార్త ప్రతినిధి.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ 2026 షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం సవరించిందని కలెక్టర్ తెలిపారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం నోటీసుల పరిష్కారం, విచారణలు, అభ్యంతరాల పరిశీలన ప్రక్రియను నవంబర్ 26వ తేదీలోగా పూర్తి చేయాలని, నవంబర్ 30వ తేదీన తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 1,75,841 నోటీసులు జారీ చేయగా, వాటిలో 1,75,629 నోటీసులను ఓటర్లకు అందజేశామని కలెక్టర్ వివరించారు. మొత్తం 1,75,275 మంది ఓటర్ల విచారణ పూర్తయిందని, వీరిలో 1,74,838 మందిని తుది జాబితాలో అర్హులైన ఓటర్లుగా చేర్చేందుకు క్లియరెన్స్ ఇచ్చినట్లు తెలిపారు. వివిధ కారణాల వల్ల 1,006 మంది ఓటర్లు అర్హులు కాదని గుర్తించినట్లు పేర్కొన్నారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 లకు సంబంధించి మొత్తం 3,080 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామని తెలిపారు.వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని



సద్వినియోగం చేసుకొని తమ పేర్లను నమోదు చేసుకోవాలని
సూచించారు.గత 2024 ఎన్నికల సమయంలో ఖమ్మం జిల్లా నుంచి మొత్తం 83,879 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారని, ప్రస్తుత నమోదు ప్రక్రియలో ఇప్పటివరకు 73,898 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి నమోదును మరింత పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి అర్హుడైన పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాలంటే తాజాగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. 25 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా తమ పరిధిలోని అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించి, గడువు లోగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన



కల్పించాలని కలెక్టర్ కోరారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా ముసాయిదాను నవంబర్ 25, 2026న ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముసాయిదా జాబితాపై డిసెంబర్ 10, 2026 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించవచ్చని పేర్కొన్నారు. డిసెంబర్ 25, 2026లోగా వాటిని పరిష్కరించి, డిసెంబర్ 30, 2026న తుది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాను ప్రచురించ నున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పీ. శ్రీజ, ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బెల్లం వేణుగోపాల్, బీజేపీ పార్టీ ప్రతినిధి వి. రాజేష్, బిఆర్ఎస్వి ప్రతినిధి ఎల్. సురేష్ బాబు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టీఆర్ కృష్ణప్రసాద్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి వేల్పుల రాజయ్య, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి భజన పోటీలలో కామేపల్లి అవధూతేంద్ర భక్త మండలికి ప్రథమ బహుమతి

కామేపల్లి, అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి



ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో శనివారం నిర్వహించిన భజన పోటీల లో కామేపల్లి అవధూతేంద్ర భక్త మండలికి ప్రథమ బహుమతి లభించింది. ఖమ్మం లో వికాసతరంగిణి , అవధూతేంద్ర భజన సమా జం ఖమ్మం వారి ఆధ్వర్యం లో జరిగిన రెండు జిల్లాల స్థాయి (ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం)లో జరిగిన భజన పోటీలలో అవధూతేంద్ర భక్తమండలి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది.కామేపల్లి కి చెందిన నాగబండి హనుమంతరావు ఆధ్వర్యంలో పాల్గొన్న ఈ బృందంలో గొట్టుపర్తి రఘు, కొక్కిరేణి హరికృష్ణ,గంట సాంబ,పెరుగు సైదులు, జక్కుల మనోజ్,డోలు రవి, తదితరులు ఉన్నారు.కాగా ప్రథమ బహుమతి పొందిన తన శిష్యులను భక్త మండ లి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ,గ్రామస్థులు అభినందించారు.వారి ప్రతిభను ప్రశంసించారు. ఆధ్యాత్మిక రంగంలో మరింతగా రాణించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

పాలకొల్లు లో మంత్రి నిమ్మల పరిశీలన

పాలకొల్లు ఆర్నాబ్ తుఫాన్ నేపథ్యంలో పాలకొల్లులోని ఏఎంసి ఇండోర్, పూలపల్లి, అడవి పాలెం విద్యుత్ కేంద్రాలను మంత్రి నిమ్మల రామానాయుడు సందర్శించారు. ప్రస్తుత స్థితిలో నెలరోజులు పట్టే విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ పనులు వారం రోజుల్లోనే జరిగేలా వేగవంతంగా జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించారు. సీఎం చంద్రబాబు రి ఆదేశాలతో పెద్ద ఎత్తున మిషనరీతో పాటు, రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, తెలంగాణ, ఒరిస్సా, ఝార్ఖండ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి రాత్రింబవళ్లు నిరంతరంగా శ్రమిస్తున్న విద్యుత్ సిబ్బంది తో మమేకమయ్యారు. వారిని అభినందించడం మరియు విద్యుత్ పునరుద్ధరణ పూర్తయ్యే వరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కూటమి నాయకులు గ్రామాలలో అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.

రాప్తాడు ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత

అమరావతి : రాప్తాడు ఘటనపై హోంమంత్రి అనిత స్పందించారు. పదో తరగతి విద్యార్థినిపై దాడి ఘటన అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఎస్పీకి తగిన సూచనలు ఇచ్చామని అన్నారు. ఈ ఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారుర.

తెగిపడిన విద్యుత్ తీగలు.. రెండు ఎద్దుల మృతి

ఎద్దుల బండిపై వెళ్తుండగా ప్రమాదం.. తండ్రీకొడుకులకు తప్పిన ప్రాణాపాయం
వ్యవసాయానికి ఆధారమైన మూగజీవాలను కోల్పోయిన రైతు కుటుంబం
విద్యుత్ శాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు.. బాధితులకు పరిహారం అందించాలని విజ్ఞప్తి

రాజవొమ్మంగి : రాజవొమ్మంగిలో తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి రెండు ఎద్దులు మృతి చెందాయి. మరిచెట్ల దేవుడు కుమారుడు మరిచెట్ల శ్రీను, ఆయన కుమారుడు వెంకట మురళి కలిసి ఎద్దుల బండిపై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మార్గమధ్యంలో తెగిపడిన విద్యుత్ తీగలు తగలడంతో రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి. బండిపై ఉన్న తండ్రీకొడుకులు ప్రాణాలతో బయటపడ్డారు. వ్యవసాయ పనులకు ఆధారమైన రెండు ఎద్దులు కళ్లముందే మృతి చెందడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. విద్యుత్ శాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు ప్రజలు, పశువులు సంచరించే మార్గంలో విద్యుత్ తీగలు తెగిపడి ఉండటం విద్యుత్ శాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ ప్రమాదంలో రెండు మూగజీవాలు ప్రాణాలు కోల్పోగా, తండ్రీకొడుకులకు ప్రాణాపాయం తప్పింది.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

వ్యవసాయ పనులకు ఉపయోగపడే రెండు ఎద్దులు ఒకేసారి మృతి చెందడం బాధిత కుటుంబానికి ఆర్థికంగా నష్టం కలిగించింది. మృతి చెందిన ఎద్దుల విలువను పశుసంవర్ధక శాఖ అధికారులతో అంచనా వేయించి, నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని బాధితులు కోరుతున్నారు. ప్రమాదానికి కారణాలను గుర్తించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు

రాప్తాడు ఘటన.. హెచ్ ఎం, టీచర్ సస్పెండ్

అనంతపురం రాప్తాడు జడ్పీ హైస్కూల్లో విద్యార్థినులపై దాడి సంచలనంగా మారింది. ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు రావడంతో హెచ్ఎం, ఓ టీచర్ను సస్పెండ్ చేశారు. మరోవైపు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శించారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. భద్రతా లోపాలపై నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

నల్గొండ క్రాస్ రోడ్డులో సోహైల్ హోటల్ సీజ్

హైదరాబాద్ హైదరాబాద్‌లోని నల్గొండ క్రాస్ రోడ్డులో ఉన్న సోహైల్ హోటల్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకున్నారు.

ఆగండి.. ఆలోచించండి.. ఆపై అడుగు వేయండి!

- ఆశను ఎరగా వేస్తారు.. అత్యాశతో ఖాతాలు ఖాళీ చేస్తారు!

- ఆన్‌లైన్ ఉద్యోగాలు, డైలీ ఇన్‌కమ్, పెట్టుబడుల పేరుతో మోసాలపై సైబర్ క్రైమ్ అధికారుల హెచ్చరిక

- సైబర్ నేరాల బారిన పడి మళ్లీ మమ్మల్ని కలవాల్సిన పరిస్థితి రాకూడదు: ఏసీపీ ఫణీంద్ర



సత్తుపల్లి, అక్టోబర్ 31 మీ వార్త అర్ సి



కష్టపడకుండా లక్షలు సంపాదించవచ్చనే ఆశతో సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణీంద్ర సూచించారు. సైబర్ నేరాల నివారణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థినీ విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. డిజిటల్ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఆగండి.. ఆలోచించండి.. ఆపై అడుగు వేయండి అనే మూడు సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు.

ఇంట్లో కూర్చొని లక్షల సంపాదన.. నమ్మితే మోసమే!

ఇంట్లో కూర్చొని వ్యాపారం చేయండి.. రోజువారీ ఆదాయం పొందండి.. పార్ట్‌టైమ్ ఉద్యోగంతో వేల రూపాయలు సంపాదించండి.. అంటూ సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయమైన ప్రకటనలను గుడ్డిగా నమ్మవద్దని హెచ్చరించారు. ప్రారంభంలో చిన్న మొత్తాలను చెల్లించి నమ్మకం కలిగించే సైబర్ నేరగాళ్లు, ఆ తర్వాత వర్చువల్ అకౌంట్లలో భారీ లాభాలు వచ్చినట్లు చూపించి మరింత పెట్టుబడి పెట్టేలా ప్రలోభపెడతారని వివరించారు. డబ్బులు విత్‌డ్రా చేసుకునే సమయంలో వివిధ రకాల ఛార్జీల పేరుతో మరింత సొమ్ము వసూలు చేసి మోసాలకు పాల్పడతారని తెలిపారు.

ఆశ ఉండటం తప్పు కాదని, అత్యాశే అనర్థాలకు దారితీస్తుందని పేర్కొన్నారు. కష్టపడి సంపాదించిన సొమ్మును అనాలోచిత నిర్ణయాలతో పోగొట్టుకోవద్దని సూచించారు.

ఆన్‌లైన్ అప్పుల పేరుతో వ్యక్తిగత డేటా చోరీ!

తక్షణ రుణాలు మంజూరు చేస్తామంటూ వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దన్నారు. లోన్ కోసం ఫారాలు నింపాలంటూ ఆధార్, పాన్, బ్యాంకు వివరాలు సేకరించి మోసాలకి పాల్పడుతారు

ప్రేమ పేరుతో వేధింపులు పారామెడికల్ విద్యార్థిని ఆత్మహత్య

కామేపల్లి, అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి :

ప్రేమ పేరుతో వేధించడమే కాకుండా, పెళ్లి చేసుకోవా లంటూ తీవ్ర ఒత్తిడి తెచ్చి మానసిక హింసకు గురిచే యడంతో తట్టుకోలేక ఓ పారామెడికల్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న తీవ్ర విషాద సంఘటన కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో చోటు చేసుకుం ది.అందుకు సంబంధించిన వివరాలను కామేపల్లి ఎస్సై పి.శ్రీకాంత్ శనివారం విలేకరులకు తెలిపారు. కొత్త లింగాల గ్రామానికి చెందిన యువతి (21) ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో పారామెడికల్ మొదటి సంవత్సరం చదువుతుంది.అదే కళాశాలలో అదే కోర్సు ప్రథమ సంవత్సరం చదువుతున్న ఖమ్మం నగరానికి చెందిన సయ్యద్ అనాస్ అనే విద్యార్థి గత కొంతకాలంగా ఆ విద్యార్థిని ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు తనను పెళ్లి చేసుకోవాలని తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేస్తున్నాడు.ఈ నేపథ్యంలో ఈనెల 23వ, తేదీన ఏవిధంగానైనా తనను పెళ్లి చేసుకోవాలని సయ్యద్ అనాస్ ఆ విద్యార్థినిపై తీవ్ర ఒత్తిడి చేసి ఇబ్బందులకు గురిచేశాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి, మానసిక క్షోభకు గురైన ఆ యువతి ఈనెల 27న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎలుకల మందు (పేస్ట్) తినేసింది. విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గత రాత్రి పరిస్థితి విషమించి మృతి చెందింది.మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

పాడి పశువుల కృత్రిమ గర్భధారణపై రైతులు అవగాహన కలిగి ఉండాలి.

- మండల పశు వైద్యాధికారి డాక్టర్ నాగులు.



కామేపల్లి అక్టోబర్ 31 మీ వార్త ప్రతినిధి: కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ, ఆత్మ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో పాడి రైతులకు కృత్రిమ గర్భధారణపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు పశువుల గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ప్రభుత్వ పశువైద్య సేవలను వినియోగించుకోవాలని పాడి రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ దమ్మాలపాటి సత్య నారాయణ, ఏఈవో బి. జగదీష్,వెటర్నరీ అసిస్టెంట్ శిరీష,పాడి రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

పోలింగ్‌లో అలసత్వం వద్దు

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు
మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న

సంద్యాల, అక్టోబర్ 31 సంద్యాల మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న కోరారు. నవంబర్ 1న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకూడదని సూచించారు.ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డు లేదా ఆధార్, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్సు, పాన్‌కార్డు తదితర ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి చూపించి ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం, ఓట్ల అభ్యర్థన నిషేధమని, ఓటర్లను వాహనాల్లో తరలించరాదని స్పష్టం చేశారు.

బిజినెస్

రూ.45.76 లక్షల కోట్లు ఫట్... ఒక్కరోజే భారీగా కరిగిపోయిన గూగుల్ విలువ



న్యూయార్క్ : అమెరికా స్టాక్ మార్కెట్లలో టెక్నాలజీ షేర్లు భీకర నష్టాలను చవిచూస్తున్నాయి. గురువారం ఒక్కరోజే గూగుల్ మాతృ సంస్థ అల్ఫాబెట్ షేర్ విలువ నాస్‌డాక్‌లో ఏకంగా 12.6 శాతం పడిపోయింది. దీంతో కంపెనీ మార్కెట్ వాల్యూ మునుపెన్నడూ లేనివిధంగా 482 బిలియన్ డాలర్లు (డాలర్‌తో పోల్చితే ప్రస్తుత రూపాయి మారకం విలువ ప్రకారం దాదాపు రూ.45.76 లక్షల కోట్లు) హరించుకుపోయింది. ఫలితంగా అగ్రరాజ్య ఈక్విటీ మార్కెట్ల చరిత్రలో ఎన్విడియా (సుమారు 600 బిలియన్ డాలర్లు) తర్వాత సింగిల్ సెషన్‌లో ఇంతలా నష్టపోయిన కంపెనీగా అల్ఫాబెట్ రికార్డులకెక్కింది. గతంలో అల్ఫాబెట్ అత్యధికంగా జూలై 23న దాదాపు 275 బిలియన్ డాలర్ల నష్టం పాలైంది. నిజానికి 2008 అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం, కరోనా సమయాల్లోనూ ఏరోజూ కంపెనీ షేర్ వాల్యూ 10 శాతాన్ని మించి పడిపోకపోవడం గమనార్హం.

ఇదీ సంగతి..

అల్ఫాబెట్ షేర్లు ఒక్కసారిగా కుప్పకూలడం వెనుకనున్న కారణాలను విశ్లేషిస్తే.. ప్రధానంగా ఈ ఏడాది జూలై-సెప్టెంబర్‌కుగాను కంపెనీ తాజాగా ప్రకటించిన ఆర్థిక ఫలితాలు వాల్‌స్ట్రీట్ అంచనాలను అందుకోలేదు. గత ఏడాది ఇదే వ్యవధితో పోల్చితే 25 శాతం పెరిగి 127.6 బిలియన్ డాలర్లుగా ఆదాయం నమోదైంది. ఇందులో గూగుల్ రెవెన్యూ 12 శాతం వృద్ధితో దాదాపు 63 బిలియన్ డాలర్లుగానే ఉన్నది. కానీ 65 బిలియన్ డాలర్లుగా ఉంటుందని మార్కెట్ వర్గాలు అంచనా వేశాయి. నిజానికి జనవరి-మార్చిలో 19 శాతం, ఏప్రిల్-జూన్‌లో 17 శాతం వృద్ధి నమోదైంది. అయితే గూగుల్ క్లౌడ్ రెవెన్యూ మునుపటితో చూస్తే రెట్టింపునకుపైగా ఎగిసి సుమారు 31 బిలియన్ డాలర్లకు చేరింది. జెమినీ యాప్ వినియోగదారులూ ప్రపంచవ్యాప్తంగా 100 కోట్లను దాటారు. అయినా పెట్టుబడుల ఉపసంహరణ జరిగింది.

నగదు నిల్వలు ధమాల్

జూలై-సెప్టెంబర్‌లో సర్వర్లు, నెట్‌వర్కింగ్ ఎక్విప్‌మెంట్, డాటా సెంటర్ల వంటి సాంకేతిక మౌలిక సదుపాయాల కోసం అల్ఫాబెట్ 51.4 బిలియన్ డాలర్లను కేటాయించింది. గత ఏడాది మొత్తంగానే 91.4 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ఈ నేపథ్యంలో సంస్థ నగదు నిల్వల ప్రవాహం మైనస్ 9.07 బిలియన్ డాలర్లకు దిగజారింది. ఈ క్రమంలోనే ఒక్కసారిగా అమ్మకాల ఒత్తిడి చోటుచేసుకున్నది. ఈ ఏడాది మే నుంచి అల్ఫాబెట్ షేర్లు తరచూ భారీగా నష్టపోతూనే ఉన్నాయి. దీంతో దాదాపు ఇప్పటిదాకా 1.4 ట్రిలియన్ డాలర్ల మేర కంపెనీలో పెట్టుబడులు పెట్టిన మదుపర్ల సంపద ఆవిరైపోయింది. ఈ గణాంకాలు సైతం అల్ఫాబెట్ షేర్లను సెల్లింగ్ ప్రెషర్‌కు గురిచేస్తున్నాయి. శుక్రవారం ట్రేడింగ్‌లోనూ షేర్లు నష్టాలకు లోనయ్యాయి.

నవంబర్ 6 తర్వాత కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అవకాశం.

- అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి
- ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ, పరిశీలనను వేగవంతం చేయాలి.
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి.

ఖమ్మం, అక్టోబర్ -31,మీ వార్త ప్రతినిధి.

నవంబర్ 6 తర్వాత కూడా వరంగల్-- నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అవకాశం ఉందని అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ తో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో మంచి పురోగతి సాధించారని అధికారులను అభినందించారు. అయితే నవంబర్ 6 చివరి తేదీగా భావించి రాజకీయ పార్టీల నుంచి తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని, మరోవైపు అందిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కూడా వేగవంతం కావాల్సి ఉందని అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఖమ్మం జిల్లాలో పట్టభద్రుల ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఫారం-18 దరఖాస్తుల స్వీకరణతో పాటు వాటి పరిశీలనను వేగవంతం చేయాలని సూచించారు.2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటరు నమోదుకు అర్హులని, అదే తేదీన డిగ్రీ పరీక్షల ఫలితాలు ప్రకటించబడిన వారు కూడా అర్హులేనని తెలిపారు. ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్ అందుబాటులో లేని సందర్భాల్లో సంబంధిత విద్యాసంస్థ అధిపతి ధృవీకరించిన సర్టిఫికెట్‌ను కూడా పరిశీలనకు స్వీకరించవచ్చని తెలిపారు. విద్యార్హత ధృవీకరణతో పాటు దరఖాస్తుదారుల సాధారణ నివాస స్థితిని క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్-2026 ప్రక్రియను అధికారులు, బూత్ స్థాయి అధికారులు బీఎల్ఓలు సమర్థవంతంగా నిర్వహించిన తీరును అభినందించారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం బీఎల్ఓలందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో నివాస ధృవీకరణను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు నవంబర్ 6తో ముగిసిపోదని, ఆ తేదీ తర్వాత కూడా ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ అనంతరం డిసెంబర్ 10, 2026 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల రూపంలో దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు కూడా ఫారం-18 దరఖాస్తులు సమర్పించవచ్చని, నిబంధనల ప్రకారం వాటిని స్వీకరించడం



జరుగుతుందని వివరించారు. ఈ విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు, పట్టభద్రులకు, క్షేత్రస్థాయి ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలనిసూచించారు.బీఎల్ఓల ప్రధాన బాధ్యత దరఖాస్తుదారుల నివాస స్థితిని క్షేత్రస్థాయిలో ధృవీకరించడమేనని తెలిపారు. ఒకే ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో ఆన్‌లైన్ దరఖాస్తులు రావడం, ఒకే ఐడీ ద్వారా వందల సంఖ్యలో దరఖాస్తులు సమర్పించడం వంటి సందర్భాల్లో ప్రత్యేక అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. ఒకే ఐడీ ద్వారా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చినప్పుడు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవాలను ధృవీకరించిన తర్వాతే ఆమోదించాలని సూచించారు. అనుమానాస్పద దరఖాస్తుల విషయంలో క్షేత్రస్థాయి విచారణ చేపడుతూనే, అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు కావచ్చనే సానుకూల సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఫారం-18 దరఖాస్తుల పరిశీలన అనంతరం పోలింగ్ కేంద్రాల కేటాయింపును కూడా అత్యంత జాగ్రత్తగా ప్రణాళిక రూపొందించి చేపట్టాలని సూచించారు. ఓటర్లకు సౌకర్యంగా ఉండేలా పోలింగ్ కేంద్రం ఉండే విధంగా ప్రతిపాదనలు రూపొందించాలని, అవసరమైన జంబో బ్యాలెట్ బాక్సులను ముందుగానే గుర్తించాలని తెలిపారు.ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా నేరమని, డబుల్ ఓటు నమోదు చేసుకునే వారిపై శిక్షార్హమైన చర్యలు ఉంటాయనే విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలనిసూచించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు.2024 ఎన్నికల సమయంలో ఖమ్మం జిల్లా నుంచి మొత్తం 83,879 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారని, ప్రస్తుత నమోదు ప్రక్రియలో ఇప్పటివరకు 73,898 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. ఈసారి జిల్లాలో 1.5 లక్షలకు పైగా పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, వారి సూచనలు, సలహాలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి అర్హుడైన పట్టభద్రుడు ప్రస్తుత ప్రక్రియలో తప్పని సరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా 25 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల పట్టభద్రులను గుర్తించి, వారికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటరు నమోదుకు సంబంధించి సందేహాలను నివృత్తి చేసేందుకు కాల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

నవంబర్ 6 తర్వాత కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అవకాశం ఉందనే సమాచారాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి నివాస స్థితిని ధృవీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల కేటాయింపును కూడా ఓటర్లకు సౌకర్యవంతంగా ఉండేలా ముందస్తు ప్రణాళికతో చేపట్టాలని తెలిపారు.

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఫారం-18 దరఖాస్తుల విచారణ బాధ్యతలను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్ కేడర్ సిబ్బందికి అప్పగించినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో అందిన ఫారం-18 దరఖాస్తులను ప్రతిరోజూ డౌన్‌లోడ్ చేసుకొని పరిశీలించాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు.క్షేత్రస్థాయి అధికారులు బూత్ స్థాయి అధికారుల సహకారంతో దరఖాస్తుదారుల ఒరిజినల్ సర్టిఫికెట్లను, వారు సంబంధిత ప్రాంతంలో సాధారణ నివాసితులుగా ఉన్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించి విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం దరఖాస్తుల కేటాయింపు కోసం 118 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నవంబర్ 6, 2026 వరకు అందే దరఖాస్తుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ప్రతిపాదనలను నవంబర్ 10, 2026లోగా సమర్పించనున్నట్లు పేర్కొన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా ముసాయిదాను నవంబర్ 25, 2026న ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముసాయిదా జాబితాపై డిసెంబర్ 10, 2026 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించవచ్చని పేర్కొన్నారు. అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను డిసెంబర్ 25, 2026లోగా పరిష్కరించి, డిసెంబర్ 30, 2026న తుది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ డీ. వేణుగోపాల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డీవో మధు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్

ఐదో టీ20కి దినేశ్ కార్తీక్ కొత్త ప్లాన్.. సంజూ, వైభవ్ ఇద్దరికీ చోటు!

వైభవ్ కోసం సంజూను తప్పించొద్దన్న కార్తీక్
అభిషేక్‌కు విశ్రాంతినివ్వాలని సూచన
అక్షర్‌ను కొనసాగించాలని అభిప్రాయం
అర్ష్‌దీప్‌కు బ్రేక్ ఇవ్వొచ్చని సూచన
మయాంక్, ప్రిన్స్‌కు అవకాశం కల్పించాలని సలహా



న్యూజిలాండ్‌తో ఐదో టీ20లో యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి అవకాశం కల్పించేందుకు సంజూ శాంసన్‌ను పక్కన పెట్టాల్సిన అవసరం లేదని భారత మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ సూచించాడు. వైభవ్‌ను ఆడించాలనుకుంటే అభిషేక్ శర్మకు విశ్రాంతినివ్వాలని అభిప్రాయపడ్డాడు. సిరీస్‌ను భారత్ ఇప్పటికే కైవసం చేసుకున్న నేపథ్యంలో ఆటగాళ్లకు విశ్రాంతినిస్తూ జట్టులో మార్పులు చేయవచ్చని పేర్కొన్నాడు. క్రిక్‌బజ్‌తో మాట్లాడుతూ కార్తీక్ ఈ సూచన చేశాడు. "వైభవ్ ఆడాలని అందరూ కోరుకుంటున్నారు. అతడికి అవకాశం ఇవ్వాలంటే అభిషేక్‌కు విశ్రాంతి ఇవ్వాలి. వైభవ్ గురించి చర్చ వచ్చిన ప్రతిసారీ సంజూనే ఎందుకు తప్పించాలి? అభిషేక్‌కు కూడా విశ్రాంతి ఇవ్వొచ్చు. ఇక్కడ కీలకమైన విషయం విశ్రాంతి మాత్రమే" అని కార్తీక్ అన్నాడు. బౌలింగ్ విభాగంలోనూ మార్పులు చేయాలని కార్తీక్ సూచించాడు. అక్షర్ పటేల్‌ను కొనసాగిస్తూ అర్ష్‌దీప్ సింగ్‌కు విశ్రాంతినివ్వవచ్చని చెప్పాడు. అతడి స్థానంలో మయాంక్ యాదవ్, ప్రిన్స్ యాదవ్‌లకు అవకాశం కల్పించవచ్చని అభిప్రాయపడ్డాడు. ఈ సిరీస్‌లో అర్ష్‌దీప్ అద్భుతంగా బౌలింగ్ చేశారని, పరిస్థితులను బట్టి అదనపు స్పిన్నర్‌ను పరీక్షించవచ్చని పేర్కొన్నాడు. గాయంతో ఇషాన్ కిషన్ రెండు, మూడో టీ20లకు దూరం కావడంతో వైభవ్‌కు జట్టులో చోటు దక్కింది. మూడో మ్యాచ్‌లో 19 బంతుల్లో 45 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. ఇషాన్ కోలుకుని తిరిగి రావడంతో నాలుగో టీ20లో వైభవ్‌కు అవకాశం దక్కలేదు. ఐదో టీ20 నవంబర్ 1న హామిల్టన్‌లో జరగనుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 3-1తో ఆధిక్యంలో ఉంది.

భారత మహిళా క్రికెట్‌కు 50 ఏళ్లు..

నాటి కష్టాలను గుర్తుచేసుకున్న శుభాంగి కులకర్ణి



భారత మహిళా క్రికెట్ చరిత్రలో శనివారం ఒక సువర్ణాధ్యాయం. సరిగ్గా 50 ఏళ్ల క్రితం, 1976 అక్టోబర్ 31న, భారత మహిళల జట్టు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో వెస్టిండీస్‌తో తమ మొట్టమొదటి అంతర్జాతీయ టెస్ట్ మ్యాచ్ ఆడింది. ఆ చారిత్రక మ్యాచ్‌లో భాగమైన మాజీ కెప్టెన్, లెజెండరీ స్పిన్నర్ శుభాంగి కులకర్ణి, ఈ స్వర్ణోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ఆనాటి జ్ఞాపకాలను 'బీసీసీఐ.టీవీ'తో పంచుకున్నారు. "ఆ రోజు డ్రెస్సింగ్ రూమ్‌లో మేమంతా ఎంతో ఉత్సాహంగా ఉన్నాం. మాలో చాలామంది 17-18 ఏళ్ల వయసున్న కాలేజీ అమ్మాయిలమే. అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్నామన్న ఆనందం మాటల్లో చెప్పలేనిది" అని శుభాంగి గుర్తుచేసుకున్నారు. కేవలం 17 ఏళ్ల వయసులో అరంగేట్రం చేసిన ఆమె, ఆ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనే 48 పరుగులకు 5 వికెట్లు పడగొట్టి చరిత్ర సృష్టించారు. అయితే, ఆ ప్రయాణం పూలపాన్పు కాదని, ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నామని ఆమె తెలిపారు. "అప్పట్లో క్రికెట్ ఆడటానికి ఇంట్లో అనుమతి తీసుకోవడమే పెద్ద సవాల్. గాయాలవుతాయని, ఎండలో ఆడితే నల్లబడిపోతామని తల్లిదండ్రులు భయపడేవారు. దేశవాళీ టోర్నీలకు సొంత డబ్బులు ఖర్చుపెట్టుకుని, కొన్నిసార్లు రిజర్వేషన్ లేని రైలు బోగీల్లో ప్రయాణించేవాళ్లం" అని ఆనాటి కష్టాలను వివరించారు. మహిళా క్రికెట్ అసోసియేషన్ (డబ్ల్యూసీఏఐ) కార్యదర్శిగా, 2006లో దానిని బీసీసీఐలో విలీనం చేయడంలో శుభాంగి కీలక పాత్ర పోషించారు. శరద్ పవార్ సహకారంతో జరిగిన ఈ విలీనమే మహిళా క్రికెట్ దశను మార్చిందని ఆమె అభిప్రాయపడ్డారు. "ఆ విలీనం తర్వాతే అమ్మాయిలకు మెరుగైన సౌకర్యాలు అందడం మొదలైంది. నాటి మా కష్టాలతో పోలిస్తే, నేటి తరానికి బీసీసీఐ అద్భుతమైన వసతులు కల్పిస్తోంది.

టెస్టు క్రికెట్లో రబాడ సరికొత్త చరిత్ర.. డేల్ స్టెయిన్ రికార్డు బ్రేక్

టెస్ట్ క్రికెట్‌లో కగిసో రబాడ అరుదైన ఘనత
బంతుల పరంగా అత్యంత వేగంగా 350 వికెట్లు పూర్తి
సొంత దేశ బౌలర్ డేల్ స్టెయిన్ రికార్డును అధిగమించిన రబాడ
ఆస్ట్రేలియాతో టెస్టులో ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేయడం ద్వారా మైలురాయి
ఒకే ఓవర్లో రెండు కీలక వికెట్లు తీసి ఆసీస్‌ను దెబ్బకొట్టిన దక్షిణాఫ్రికా పేసర్



దక్షిణాఫ్రికా స్టార్ ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడ టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. బంతుల పరంగా అత్యంత వేగంగా 350 వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఆస్ట్రేలియాతో కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టు ఐదో రోజు ఆటలో ఈ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. సిరీస్ విజేతను నిర్ణయించే ఈ మ్యాచ్‌లో 288 పరుగుల లక్ష్య ఛేదనకు ఆస్ట్రేలియా బరిలో దిగగా, ఈ ఇన్నింగ్స్‌లోనే రబాడ ఈ ఘనత సాధించాడు. ఆసీస్ స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేయడం ద్వారా తన 350వ వికెట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఫీట్ సాధించడానికి రబాడకు కేవలం 13,808 బంతులు మాత్రమే అవసరమయ్యాయి. ఇంతకుముందు ఈ రికార్డు దక్షిణాఫ్రికాకే చెందిన మరో దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ (14,719 బంతులు) పేరిట ఉండేది. ఇప్పుడు రబాడ తన సహచరుడిని అధిగమించి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో పాకిస్థాన్ మాజీ పేసర్ వకార్ యూనిస్ (14,905 బంతులు) మూడో స్థానంలో ఉన్నాడు. ఆడిన మ్యాచ్‌ల పరంగా చూసినా రబాడ అద్భుతమైన రికార్డును సొంతం చేసుకున్నాడు. అతను తన 75వ టెస్టు మ్యాచ్‌లోనే ఈ ఘనతను అందుకున్నాడు. ఫాస్ట్ బౌలర్లలో అత్యంత వేగంగా 350 వికెట్లు తీసిన వారిలో వెస్టిండీస్ లెజెండ్ మాల్కం మార్షల్‌తో కలిసి సంయుక్తంగా నాలుగో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో న్యూజిలాండ్ దిగ్గజం రిచర్డ్ హ్యాడ్లీ, డేల్ స్టెయిన్ (69 టెస్టులు) అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఈ మ్యాచ్‌లో రబాడ ఆరంభం నుంచే అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఐదో రోజు ఆటలో బంతిని అందుకున్న అతను, తను వేసిన మొదటి ఓవర్‌లోనే ఆస్ట్రేలియాను కోలుకోలేని దెబ్బ తీశాడు. ఓపెనర్ మాట్ రెన్షా, వన్‌డౌన్ బ్యాటర్ మార్నస్ లబుషేన్‌లను పెవిలియన్‌కు పంపి దక్షిణాఫ్రికాకు అదిరిపోయే ఆరంభాన్నిచ్చాడు. ఈ ప్రదర్శనతో రబాడ తన జట్టు విజయావకాశాలను గణనీయంగా పెంచాడు. కాగా, లంచ్ విరామానికి ఆసీస్ రెండో ఇన్నింగ్స్ లో 60 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి విలవిల్లాడుతోంది. మరో మూడు వికెట్లు తీస్తే మ్యాచ్ తో పాటు సిరీస్ కూడా దక్షిణాఫ్రికా వశం అవుతుంది.